# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

**వార్త**

ఆదివారం 31 డిసెంబర్ 2023


## అక్రమ నిర్మాణాన్ని కూల్చిన అధికారులు

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త**




స్థానిక ఆర్ట్స్ కాలేజి రోడ్డులో ముందుకు సాగి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ముందు భాగాన్ని మున్సిపల్ అధికారులు శనివారం జెసిబి సహాయంతో తొలగించారు. 37వ వార్డు సచివాలయ టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ అనిల్‌కుమార్ రెడ్డి, వార్డ్ ప్లానింగ్ రెగ్యులేటరి సెక్రటరి ప్రవల్లిక, వార్డ్ ఉద్యోగులు షాపింగ్ కాంప్లెక్స్ దగ్గరికి చేరుకొని పై అధికారుల సూచనలతో అక్రమ కట్టడాన్ని తొలగింప చేశారు. కాలేజి నాలుగు రోడ్ల నుంచి గురువయ్య తోటలోనికి వెల్లే రోడ్డులో ఇటీవల వెడల్పు చేశారు. కానీ కొత్తగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ముందుకు సాగి కట్టడాన్ని ప్రజలు ఫిర్యాదు చేయడంతో అధికారులు వెంటనే స్పందించి తొలగించడంతో స్థానికులు హర్శం వ్యక్తం చేశారు.

## సమ్మె విచ్ఛినకర చర్యలకు పాల్పడితే సహించం

**బద్వేలు, డిసెంబరు 30 ప్రభాతవార్త**



మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె శనివారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో బాగంగా మున్సిపల్ కార్మికులు నల్లబెలూన్లతో నిరసన తెలిపారు. అనంతరం సమ్మెనుద్దేశించి బద్వేలు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియూ) పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు హరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కార్మికులు సమ్మె చేస్తున్నా తనకేమి పట్లనట్లు ముఖ్యమంత్రి వ్యవహరించడం సరికాదన్నారు. తమ సమ్మె ద్వారా ప్రజలు అనారోగ్య భారిన పడితే అందుకు ముఖ్యమంత్రితో పాటు ప్రజాప్రతి నిధులు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని లేకపోతే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పట్టణ కోకన్వీనర్ పి.సి.కొండయ్య, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షు చిన్ని, నాయకులు జి.వి.రమణారెడ్డి, ఆదిల్, యూనియన్ పట్టణ అధ్యక్షులు శ్యాం ప్రవీణ్, యూనియన్ ఉపాధ్యక్షులు దేవమ్మ, గంటా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, సత్యరాజు, ప్రవీణ్ కుమార్, పాలయ్య పాల్గొన్నారు.

# జగనన్నను మళ్ళీ ఆశీర్వదించండి

### గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా



**మదనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపట్టిన ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ఆశీర్వదించాలంటూ ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శనివారం సాయంత్రం రూరల్ మండలంలోని తట్టివారిపల్లె సచివాలయ పరిధి వెంకప్పకోట, బాలాజి నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం చేపట్టిన నవరత్నాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజాసమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మళ్లీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల కోసం మరిన్ని పథకాలు అమలు చేస్తారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని ముఖ్యమంత్రి నెరవేర్చారన్నారు. అపద్దాల హామీలతో ప్రజల వద్దకు వస్తున్న టిడిపి, జనసేన నాయకులను నమ్మకండి అంటూ తెలిపారు. ఎమ్మెల్యేకు గడప గడప కార్యక్రమంలో నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రా, రాష్ట్ర ఖనిజసంపద మాజీ ఛైర్మెన్ షమీంఅస్లాం, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, దండు కరుణాకర్‌రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా కార్మిక విభాగ అధ్యక్షులు షరీఫ్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలి

### ఛైర్మన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి




**కడప డిసెంబర్ 30, ప్రభాతవార్త**

ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని చైర్మన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్, పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ సంయుక్తంగా పేర్కొ న్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు కాంప్లెక్స్ నందలి న్యాయసేవా సదన్ నందు .. "శాశ్విత లోక్ అదాలత్" ఆధ్వర్యంలో.. శ్రీదేవి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ శ్రీ ఎస్. బాబా ఫక్రుద్దీన్, పర్మనెంట్ లోక్‌అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ అధ్యక్షతన ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై.. వివిధ శాఖల జిల్లా అధికారుల కు అవగాహన, సమీక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చైర్మన్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి, బాబా ఫక్రుద్దీన్, పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్‌మాట్లాడుతూ.. ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే క్లియర్ చేయాలని, ఆయా శాఖ వారీగా కేసులపై సమీక్షించారు. ప్రతి ఒక్కరికి ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని, ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పు తో సమానమని, పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందివ్వడం జరుగుతుందని అన్నారు. "పర్మనెంట్ లోక్ అదాలత్" అనే వ్యవస్థ ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగివున్న వారందరికి ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడ మైనదన్నారు. కడప జిల్లా కోర్టు ఆవరణంలో ఉన్న ఈ వ్యవస్థ.. రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టమునకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభు త్వంచే ఏర్పాటు చేయబడినదన్నారు. ఈ పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు.. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమన్నారు. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదని, దీని ద్వారా 10 రకాలైన ప్రజా ప్రయోజిత సేవా రంగాలకు సంబంధించిన సేవలలో ఎలాంటి అవాంతరాలు, లోపాల వలన జరిగే నష్టాలకు సంబంధించి త్వరితగతిన న్యాయ పరిష్కారం పొందవచ్చన్నారు. ప్రజా ప్రాయోజిత సేవల్లో లోపం, పరిహారం కోసం దావా, సొమ్ము వసూలు, పర్మనెంట్ లోక్ అదాలత్ నివాదము, ప్రజా ప్రయోజిత సేవలలో లోపాలతో కలుగు నష్టాల పై వచ్చే ఫిర్యాదులకు.. సంబందిత ప్రజా ప్రాయోజిత శాఖల అధికారులు ఎలా స్పందించాలి జాతీయ లోక్ అదాలత్ కు పర్మినెంట్ లోక్ అదాలత్ కు గలా వ్యత్యాసం తదితర అనేక అంశాలపై అవగాహన కల్పించారు. సాధారణ లోక్ ఆదాలత్‌లో ఇప్పటికే ఎన్నో కేసులను పరిష్కారం చేయడం జరిగిందన్నారు. అయితే.. లోక్ ఆదాలతో పరిష్కారం కాని మరిన్ని సమస్యలను ఈ పర్మినెంట్ లోక్ ఆధాలత్‌లో పరిష్కరించు కోవచ్చన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు జిల్లా కోర్టు ఆవరణలోని పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయంలో సంప్రదించవచ్చని లేదా సెల్ నెంబర్లు : 8639684279, 9963731698లకు కాల్ చేసి చట్టముపై సరైన అవగాహన పొందవచ్చని తెలియజేశారు.

# మహిళల అభివృద్ధికి ఎపిఎండిసి సహకారం

### ఎమ్మెల్యే కొరముట్ల, కొండూరు అజయ్, ఎపిఎండిసి ఎండి

**రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 30 ప్రభాతవార్త**




రైల్వేకోడూరు మండలంలోని నిరుద్యోగ మహిళలకు ఎపిఎండిసి సంస్థ వారి అభివృద్ధికి బాటలు వేస్తూ కుట్టుమిషన్లను పంపిణీ చేయడం హర్షణీయమైన విషయమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, స్కిల్‌డెవలప్‌మెంట్ ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, ఎపిఎండిసి ఎండి వత్తలూరు వెంకటరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని డాల్ఫిన్‌డేల్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎపిఎండిసి ఫౌండేషన్ సహకారంతో 200 మంది మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మహిళలకు చేయూత కోసం ఎపిఎండిసి సంస్థ నిరంతరం ఏదోక రూపంలో సహాయ సహకారాలను అందిస్తున్నదని, ఇప్పటికే కోట్లాది రూపాయల వ్యయాన్ని ఖర్చు చేసి తాగునీటికి, మహిళల నైపుణ్యాభివృద్ధికి సహాయ సహకారాలను అందిస్తున్నదని అన్నారు. అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అభ్యుదయ సేవా సహకారాలు ఎపిఎండిసి సంస్థ ఒక్కటే ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు ఇస్తున్నదని సుకుమార్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్‌రాజు, రమేష్, నాగేంద్ర, అన్వర్‌బాషా, ముజీబ్, కోడూరు మస్తాన్, వైఎస్ కరిముల్లా, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, రామక్రిష్ణ, శ్రీరామ్‌వినోద్, వైసిపికి చెందిన మల్లు క్రిష్ణారెడ్డి, రమణారెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అబ్బు సాహెబ్ పేటకు చేరిన

# అయోధ్య రామచంద్రుల వారి అక్షింతలు

### కన్నుల పండుగగా జరిగిన స్వామివారి శోభాయాత్ర

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**బద్వేలు, డిసెంబరు 30 ప్రభాతవార్త**

ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అయోధ్యరామమందిర నిర్మాణం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జనవరి 22వ తేదిన జరుగనుండగా, స్వామివారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి ముందస్తు గా అయోధ్యనుంచి బద్వేలుకు వచ్చిన స్వామివారి అక్షింతలను బద్వేలు, గోపవరం, అట్లూరు మండలాలలోని ప్రతి హిందూ కుటుంబానికి స్వామివారి అక్షింతలు, స్వామివారి చిత్రపటం మరియు ఆహ్వానపత్రికను అందజేయడం జరుగుతుందని ఆర్ఎస్ఎస్ నాయకులు సాకి ఈశ్వరయ్య, రామకోటి రాజు, శ్రీనివాసులు,ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, బలిజసంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు (డి.వి) బ్రహ్మదేవుని యర్రంరెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పెద్ది మెన్స్‌వేర్ పెద్ది సుధాకర్, కొంకుల రమణ,శింగంశెట్టి వెంకటసుబ్బయ్య, వీహెచ్‌పీ అధ్యక్షులు కొండపల్లి సుభాష్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి లు అన్నారు.శనివారం బద్వేలు మండల పరిధిలో అబ్బు సాహెబ్ పేట, బోయినపల్లి, ఉప్పతివారిపల్లి, కొండాపురం, గ్రామ ప్రజలు మరియు పలు దేవాలయాల కమిటిసభ్యులందరూ కలిసి స్వామివారి అక్షింతల శోభాయాత్ర కార్యక్రమాన్ని , పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురు విద్యార్థులు , గ్రామ ప్రజలతో కలిసి అంగరంగ వైభవంగా స్వామివారి శోభాయా త్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు భక్తులు అడుగడుగునా స్వామివారి అక్షింతలను తాకుతూ తమ భక్తిని చాటుకున్నారు. శోభాయాత్ర కార్యక్రమంలో జీఎన్ఆర్ రోషన్ ఫౌండేషన్ చైర్మన్ గాజు నాగరాజు యాదవ్, జి.సుదర్శన్‌రెడ్డి, గోగుల ప్రసాద్, దేనేకుల రమణ, ఎన్ . క్రిష్ణారెడ్డి, గాజు వెంకటేశ్వర్లు, గుమ్మా వెంకటసుబ్బయ్య, చంద్రా యాదవ్ ,మల్లికార్జునతో పాటు పలువురు ఆర్ఎస్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో ప్రజలతో కలిసి అయోధ్య శ్రీ రామమందిర అక్షింతల శోభాయాత్రను కన్నుల పండువగా నిర్వహించుకోవడం తమకెంతో సంతోషంగా ఉందని వేంకటేశ్వర ఇంగ్లీషుమీడియం పాఠశాల కరస్పాండెంట్ రాజ మనోహర్ రెడ్డి,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### కౌన్సిల్ సమావేశంలో

# బడ్జెట్‌కు ఏకగ్రీవ ఆమోదం





**ప్రొద్దుటూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు పురపాలక సంఘం 2023-24 సంవత్సరానికి చెందిన సవరించిన బడ్జెట్‌ను 2024-25కు బడ్జెట్ అంచనాలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగ రాజు అధ్యక్షతన స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో సాధారణ సమావేశంతో పాటు బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 సంవత్సరానికి చెందిన సవరించిన బడ్జెట్ మేరకు ప్రారంభపు నిలువ 7,34,20,713 కాగా జమలు 77,40,26,950కోట్లు కాగా ఖర్చులు 75,45,48,000 కాగా నిలువ 9,28,99,663కోట్లుగా ఉందని. 2024-25 సంవత్సరమునకు చెందిన బడ్జెట్ అంచనాలను పరిశీలిస్తే ప్రారంభపు నిలువ 9,28,99,663కోట్లు కాగా జమలు 87,22,01,770 కోట్లు, ఖర్చులు 92,47,70,000 కాగా నిలువ 4,08,31,363 కోట్లుగా ఉన్న బడ్జెట్‌కు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సాధారణ అజెండాలో పొందుపరిచిన 4అంశాలు అజెండాలో పొందుపరిచిన 35అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అజెండాలో ప్రధాన అంశాలుగా మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులకు కౌన్సిల్ ప్రాధాన్యత ఇచ్చింది అనడంలో సందేహం లేదు. అలాగే మున్సిపల్ పరిధిలో వృద్ధాప్య పెన్షన్లు 82,594 మంజూరు అయ్యాయని మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారుమునిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి నుండి మున్సిపల్ పరిధిలో ఉన్న పెన్షన్‌దారులకు 3000 రూపాయలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పింఛన్ కానుక ప్రతి వార్డులో ఒక పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అందుకు సంబంధించిన కౌన్సిల్ సభ్యులు తమ ఆమోదాన్ని తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ అతిథిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### గన్‌మెన్‌ను తొలగించడంపై

# బీటెక్ రవి వ్యాఖ్యలు అర్ధరహితం

### - ఫ్యాక్షనిజాన్ని వైఎస్ కుటుంబం ఎప్పుడూ ప్రోత్సహించదు

### - ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు సీఎం జగన్

**పులివెందుల, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



గన్‌మెన్ తొలగింపుపై బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని పులివెందుల పురపాలిక ఛైర్మన్ వల్లెపు వరప్రసాద్, ఏపీ పౌరసరఫరాల శాఖ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, రసూల్, జేసీఎస్ నాయకులు చంద్రమౌళి, కౌన్సిలరు కిషోర్‌లు పేర్కొన్నారు. శనివారం వైఎస్ మనోహర్‌రెడ్డి నివాసం వద్ద విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ కుటుంబం ఎప్పుడూ కానీ ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించేది లేదన్నారు. అలా ప్రోత్స హించి ఉంటే ఎప్పుడో జరిగే పనులన్నీ జరిగిపోయేవన్నారు. ప్రజా సంక్షే మం, అభివృద్ధే ధ్యేయంగా మా నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, పులివెందులలో బీటెక్ రవి సింగిల్‌గా తిరిగినా కూడా అతని జోలికి వెళ్లే వారే లేరన్నారు. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు అతనికి గన్‌మెన్ కేటాయించారని, ఇప్పుడు ఆయన మాజీ ఎమ్మెల్సీ కాబట్టి గన్‌మెన్ తొలగించి ఉండవచ్చని, అంతేకానీ దీనికి సంబంధించి అంతమొందించేందుకే తొలగించారని ఆయన మాట్లాడడం సరికాదన్నారు. వైఎస్ రాజారెడ్డి చనిపోయినప్పుడు, ఆ తరువాత 2004లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎం అయ్యారని అప్పుడు ప్రతిఘటించి బీటెక్ రవిని ఏమైనా చేసి ఉండొచ్చని, కానీ హత్యారాజకీయాలు అవసరం లేదని ఇటువంటి చర్యలకు పాల్పడకుండా ఫ్యాక్షనిజం లేకుండా చేశారన్నారు. పరిటాల రవీంద్ర కుమారుడు శ్రీరామ్‌కు గన్‌మెన్ ఈ ప్రభుత్వం కేటాయించలేదా అని ప్రశ్నించారు. 2004లో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 95శాతం ప్రాజెక్టులను పూర్తి చేశారని, ఐదు శాతం పనులు మీరు చేసేందుకు మీ ప్రభుత్వానికి మూడు సంవత్సరాలు పట్టిందని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు ప్రజల కోసం నిరంతరం పాటుపడుతోంటే తెదేపా నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో నేరాల సంఖ్య తగ్గించగలిగాం : ఎస్‌పి

**కడప డిసెంబర్ 30, ప్రభతవార్త**



వై.ఎస్.ఆర్ జిల్లాలో పోలీస్ శాఖ సమర్ధవంతంగా పని చేయడం వల్లే 2023 లో నేరాలు గణనీయంగా తగ్గాయని, పోలీసులు సమష్టిగా పనిచేయడం వలనే సాధ్యమైందని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. పోలీసింగ్ లో వినూత్నమైన మార్పులు తీసుకురావడంతోనే ఇది సాధ్యమైనదని, మరింత ద్విగుణీకృత ఉత్సాహంతో 2024 లో మరింత మెరుగైన పోలీసింగ్ తో ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తాం. గత సంవత్సరంతో పోల్చుకుంటే 2023 లో అన్ని రకాలైన నేరాలు నియంత్రణలో గణనీయమైన మార్పు కనిపించింది. గతంలో నమోదైన కేసులతో పోల్చుకుంటే ఎక్కువ స్థాయిలో నేరాలను నియంత్రించడంలో పోలీసులు సఫలీకృతం అయ్యారు.

విజిబుల్ పోలీసింగ్, అసాంఘిక శక్తులపైనా నిఘా, అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, పి.డి యాక్ట్ ప్రయోగం, నాటు సారా, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపడం, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించడం, గంజాయి పైన కట్టడి వాళ్ళ నేరాలు తగ్గుముఖం పట్టాయని తెలియచేశారు. శరీర ఘాత నేరాలలో (బాడిలి అఫెన్సెస్) లో గణనీయమైన తగ్గుదల నమోదయింది. గత ఏడాది 951 కేసులు నమోదు కాగా 2023 లో 681 కేసులు నమోదయ్యి 29 శాతం తగ్గుదల నమోదయింది. 2022 సం.లో మొత్తం 407 ప్రాపర్టీ నేరాల కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 303 కేసులు నమోదై 26 శాతం తగ్గుదల నమోదయింది. ఇందులో రాత్రి దొంగతనాలకు సంబంధించి గత ఏడాది 124 నమోదు కాగా, 2023 లో 78 కేసులు నమోదయి 37 శాతం తగ్గుదల నమోదైంది. సాధారణ దొంగతనాలకు సంబంధించి 2022 లో 252 కేసులు, 2023 లో 195 కు అనగా 23 శాతం తగ్గాయి. జిల్లాలో అసాంఘిక కార్య కలా పాలపై ఉక్కు పాదం మోపి దాడులు నిర్వహించి 943 కేసులు నమోదు చేసి 4453 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. వారి నుండి రూ.1,70,80,792 స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఎర్ర చందనం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి 13 కేసులు నమోదు చేసి 72 మందిని అరెస్టు చేశారు. 4,260 కిలోల బరువున్న 194 దుంగ లను, 18 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గంజా యి విక్రయాలపై ముమ్మరంగా దాడు లు నిర్వ హించి 26 కేసులు నమోదు చేసి 172 మందిని అరెస్టు చేశారు. 310 కిలోల గంజాయి, 13 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో పదే పదే నేరాలకు పాల్పడుతున్న 8 మందిపై పి.డి చట్టం ప్రయోగించారు. జిల్లాలో ఈ ఏడాది 545 కేసులు నమోదు చేసి 679 మంది ని అరెస్టు చేశారు. జిల్లాలో రోడ్డు భద్రతా నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించడం, డ్రంకెన్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం వాళ్ళ రోడ్డు ప్రమాదాల్లో గత ఏడాదితో పోల్చితే 30 శాతం తగ్గుదల నమోదైంది. గత ఏడాది మొత్తం 801 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది భారీగా తగ్గి 625 కేసులు నమోదయ్యాయని ఎస్‌పి తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం

**బ్రహ్మంగారి మఠం, డిసెంబరు 30 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి యర్రంపల్లె అజయ్, జిల్లా అధ్యక్షులు రాహుల్‌లు ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 54 సంవత్సరాల పాటు అలు పెరగని రీతిలో విదాయర్థుల సమస్యల హక్కుల కోసం పోరాడుతుందని, వారికి ఎలాంటి సమస్యలున్న నిర్భయంగా చెప్పుకోగలిగే ఒకే ఒక్క సంఘం ఎస్ఎఫ్ఐ అని విద్యార్థులు వారి సహకారం అందిస్తే ఎంతకైనా ఎంతవరకైనా అలు పెరగ కుండా పోరాడుతూనే ఉంటుందని అందుకు విద్యార్థులు సహకరిస్తు ఉండాలని, త్వరలో జరగబోయే అనేక ఉద్యమాలకు విద్యార్థులు అండదండగా ఉండి నడిపిస్తారని ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవానికి వచ్చిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. కార్య క్రమంలో మండల కమిటి సభ్యులు చిన్ను, నాయక్, అజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో కొత్త ఏడాది సంబరాలు



**వేంపల్లె, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

వేంపల్లెలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో కొత్త ఏడాది 2024 సంబరాలు వైభవంగా నిర్వహించారు. శనివారం ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక వేషధారణలతో, ఆట పాటలతో అలరించారు. అలాగే పాఠశాల ఆవరణమంతా అలంకరణ చేశారు. కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త ఏడాదికి స్వాగతం పలుకుదామని అన్నారు. వచ్చే ఏడాదిలో ప్రతి ఒక్కరు సంతోషకరమైన జీవితాన్ని గడిపేందుకు కృషి చేయాలన్నారు. అంతేకాకుండా విద్యార్థులు విద్యపట్ల శ్రద్ధ వహించి, మంచి ఉత్తీర్ణత, గుర్తింపు సాధించాలని తెలిపారు. తల్లిదండ్రుల పట్ల మంచి స్వభావం కలిగి ఉండాలని, సమాజ సేవలో పాల్గొనాలని కోరారు. ఈ సంబరాల కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**వేంపల్లె, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

వేంపల్లెలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. సేవ్ ద గర్ల్ చైల్డ్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పూజ ప్రథమస్థానంలో, 9వ తరగతి చదువుతున్న రోషిణి ద్వితీయస్థానంలో, 8వ తరగతి చదువుతున్న పావని తృతీయస్థానంలో నిలిచారు. మైనార్టి ఉర్దూ గురుకుల పాఠశాల విద్యార్థిని మొదటి విజేతగా ఫౌజియా, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని జాహ్నవి ద్వితీయ విజేతగా, గురుకుల పాఠశాల విద్యార్థిని సమీరా తృతీయ విజేతగా నిలిచారు. అలాగే చిత్రలేఖనం పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో బాలికల ఉన్నత పాంశాల విద్యార్థులు నీరజ, నందీశ్వరి, పూజితలు ఎంపికయ్యారు. ఈ సందర్భం గా ఎంపికైన విజేతలను హెచ్ఎం చెరుకూరి శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## బాబుషూరిటీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

**– మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి**



**వేంపల్లె, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమానికి సంబంధించి ఇంటింటికి వెళ్లి టీడీపీ పథకాలపై ప్రజలకు తెలియజేసి కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. వేంపల్లెలోని టీడీపీ కార్యాలయంలో కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీలను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన వారికే తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త ఆయా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని చురుగ్గా పని చేయాలని కోరారు. ప్రతి కార్యకర్త పార్టీ గెలుపుకోసం పని చేయాలని కోరారు. బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలుగా ఉన్న కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ పార్టీకి ప్రజల మద్దతు కోరనాలి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు రామ మునిరెడ్డి, మైనార్టి కన్వీనరు తెలంగాణవలి, బాలక్రిష్ణారెడ్డి, రవికుమార్, దేవస్థాన మాజీ ఛైర్మన్ రమణ, పసుపులేటి వీరభద్ర, చెంద్రాయుడు, ఎద్దుల శేషారెడ్డి, హబీబుల్లా, పీరాసాహెబ్, వేమనారాయణ, మహమ్మద్, ఇనయతుల్లా, గోగుల మల్లికార్జున, మడకా శ్రీనివాసులు, గోగుల మారుతి, రామాంజనేయరెడి , షేక్ పీరా, ఈశ్వరయ్య, నరసింహులు, వెంకటయ్య, సాదక్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**పులివెందుల రూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పులి వెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనో హర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్ అన్నారు. పులివెం దుల లోని ముఖ్య మంత్రి కార్యాలయంలో శనివారం విక లాంగులకు ఎల్రక్టానిక్ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా ఎవరైనా నడవలేని వారు ఇబ్బందులు పడుతోంటే ఎల్రక్టానిక్ సైకిళ్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృఢమైన సంకల్పంతో, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వికలాం గులకు సైకిళ్ల పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్లు పార్నపల్లె కిషోర్, రాజ శేకర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోనె సంచిలో మృత దేహం

**ఒంటిమిట్ట డిసెంబర్ 30 ప్రభాతవార్త**



మండలంలోని సోమశిల బ్యాక్ వాటర్ శ్రీరామా ఎత్తి పోతల పథకం పంపు హౌస్ సమీపంలో నీటిలో గోనె సంచిలో ఒక మృత దేహం బయట పడింది. నీటిలో గోనె సంచి వుండడం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సిఐ పురుషోత్తంరాజు, యస్ఐ మదుసుదన్‌రావులు సిబ్బంది కలిసి సంఘటనా స్థలానికి చేరుకోని మూటను విప్పి పరిశీలించగా ఆందులో ఒక మగ మృతదేహం ఉండినది. ఆతను చనిపోయి సుమారు 7 రోజులు ఆయి ఉండ వచ్చాని ఆదికారులు తెలిపారు. ఆతని వయస్సు 30నుంచి 35 వుంటుంది. మృతుని చేయిపై ఇందిర ఆనే పచ్చబోట్టు వుంది. షర్టు కాలర్‌పై హైదరాబాద్‌లోని ఆమీర్‌పేట యస్ టైలర్ అని వుంది. ఆనుమాస్పద మృతిగా కేసును నమెదు చేసి నట్లు సిఐ పురుషోత్తం రాజు తెలిపారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని తెలిపారు.

## క్యాలెండర్లను ఆవిష్కరించిన వైఎస్ మనోహర్‌రెడ్డి



**పులివెందుల రూరల్, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

పులివెందులలోని వైఎస్ మనోహర్‌రెడ్డి స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌సిడీఎస్ వర్కింగ్‌కమిటి అధ్యక్షుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి అన్నంపెట్టే వాడు రెడ్డి అన్నారు. సమాజంలోని అన్నివర్గాలను ఆదుకునే రెడ్ల ఐక్యత అన్నివర్గాలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు హాల్ గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, నూర్‌బాషా కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు ఒతూరు రసూల్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మె ఉధృతం



**పులివెందుల, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె ప్రారంభించి 19రోజులు అయిన సందర్భంగా శనివారం పులివెందుల తహసీల్దారు కార్యాలయ ఆవరణలో నల్ల దుస్తులను ధరించి అంగన్వాడీ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం



**దువ్వూరు, డిశంబరు 30, ప్రభాతవార్త**

మండల పరిదిలోని సంగటిమ్మాయపల్లె గ్రామంలో శనివారం రిలయన్స్ పౌండేషన్, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టరు పణీంద్రారెడ్డి గ్రామంలోని పశువులకు వైద్యం అందించటంతో పాటు పాడి రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. రిలయన్స్ పౌ ండేషన్ జిల్లా ప్రతినిధి అమీర్ మాట్లాడుతూ వాతావరణం, వ్యవసాయం, పశుపోషణ వంటి అంశాల పైన సమాచారం కొరకు రైతులకు టొల్ ఫ్రీ నంబరు 18004198800 సంప్రదించి సూచనలు సలమాలు పొందాలని తెలిపారు. వైద్యశిభిరంలో 40 పశువులు, 185 జీవాలులకు వైద్యం అందించినట్లు పశువైద్యాధికారి తెలిపారు.

## ధర్నాను జయప్రదం చేయండి: యుటిఎఫ్



**ఒంటిమిట్ట డిసెంబర్30ప్రభాతవార్త:**

ఆర్థిక బకాయిలు తక్షణమేచెల్లించాలని కోరుతూ జనవరి9,10 తేదీలలో 36గంటల ధర్నా విజయవాడలో నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శిపాళెం మహేష్‌బాబు తెలిపారు. శనివారం దర్నాకు సంబందించిన కర పత్రాలను మండల పరిషత్ ప్రాదమికోన్నత పాఠశాల పెన్నపేరూరు నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్నా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాద్యాయులకు సుమారు 18096 వేల కోట్ల రూపాయలు బకాయిలు పెండింగ్‌లో ఉంచిదని తెలిపారు. గత ఆగస్టులో ఉద్యోగులతో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో సెప్టెంబర్ లోపు అన్ని బకాయిలు చెల్లిస్తామని మంత్రులు అదికారులు చెప్పిన హామీ ఇంతవరకు నెరవేరలేదని తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రదానోపాద్యాయురాలు శీలాకుమారి, ఉపాద్యాయులు రెడ్డెయ్య, మంజుల, ఆనురాధ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకు పాదయాత్ర బయలుదేరిన భక్తులు

**రామసముద్రం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

రామసముద్రం మండలం కర్నాటక బార్డర్‌నుంచి వేంకటేశ్వర స్వామి భక్తులు 200మంది పాదయాత్రగా బయలుదేరి వెళ్ళారు. శనివారం దిన్నెపల్లె గెవితిమ్మరాయ ఆలయం వద్ద పూజలు చేసి పాదయాత్రగా బయలుదేరారు. వీరు దాదాపు ఏడేళ్లుగా ప్రతి ఏడాది నూతన సంవత్సరానికి వెలుతుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు గౌతమి, అంజమ్మ, గోవింద, తిలక్, మంజు, రాజన్న, శివ, సురేష్, నాగరాజు, వెంకటేష్ తదితరులు కలరు.

## అంగన్వాడీలు అంటే అంత అలుసా



**ముద్దనూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

ముద్దనూరులో 19వ రోజుకు చేరిన నిరవధిక సమ్మెకు డివైఎఫ్ఐ నగర కార్యదర్శి వీరనాల శివకుమార్ శనివారం నాడు మద్దతు తెలిపారు. అంగన్వాడీలు 19రోజులుగా రోడ్డున పడి వస్తులతో అటమటిస్తూ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడం లేదని, వారి పాలనలో అంగన్వాడీలు అనేక రకాలుగా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను గుర్తు తెచ్చుకొని అమలు చేయాలని లేదా రాబోవు ఎన్నికలలో మూల్యం చెల్లించుకోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. అంగన్వాడీలకు తెలం గాణ కన్న అదనంగా వేతనాలు, సుప్రింకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి, పెండింగ్‌లో ఉన్న 164సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీచేయడం, మిని వర్కర్లకు ప్రమోషన్లు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ 5లక్షలు, ఆఖరి వేతనంలో 50శాతం పెన్షన్, హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టడం, ప్రమో షన్ వయస్సు 50సంవత్సరాలకు పెంచడం, సర్వీస్‌లో ఉండి చనిపోయిన అంగ న్వాడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, భీమా అమలు, రిటైర్‌మెంట్ వయస్సు 62సంవత్సరాలకు పెంచడం, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, ఎలిమెంటరీ స్కూళ్లకు ఇచ్చేవిధంగా సెలవులు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచడం, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయడం, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017టీఏ బిల్లులు, ఇతర బకాయిలు చెల్లించడం, లబ్దిదారులకు నాణ్యమైన సరుకులు అందించడం, ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించే విధానం అమలు తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు కళావతి, ప్రమీళ తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ



**ముద్దనూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

ముద్దనూరు టౌన్ పరిధిలోని 5వ వార్డులో "బాబు ష్యూరిటి-భవిశ్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి శనివారం నాడు నిర్వహించారు. ముందుగా అమ్మవారిశాలలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం నాయకులు, కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి కరెంట్ చార్జీలు, బస్సు చార్జీలు, ఇంటి పన్ను పెంచి పేద, మధ్య తరగతి వారికి ఇబ్బందులు గురిచేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. చంద్రబాబు గారు ప్రకటించిన మిని మేనిఫెస్టో వలన రానున్న ఎన్నికలలో మహిళలు సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా, తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణా రెడ్డి, ముద్దనూరు మండల నాయకులు మంజుల సాగర్‌బాబు, అడ్వకేట్ దామోదర్, బాబా అమీర్, గఫూర్, మంజుల సురేష్, రంగారెడ్డి, అబ్దుల్‌ఖార్, కాలుఖాన్, వల్లెపు నాగరాజు, వల్లెపు గంగరాజు, కుడుముల భాస్కర్‌రెడ్డి, అక్బర్ ఖాన్, అలీషేర్, కటికభాస్కర్ రెడ్డి, వినోద్, చిన్న, వరద రాఘవ, శ్రీనాథ్, అంజి, శివమణి, బద్రి, శివ, సురేష్, వెంకటస్వామి నాయుడు, హరి, కరుణా కర్, బాబు, ఏసురత్నం, రాజశేఖర్, నాగార్జున, దానమయ్య, దానం, శివ, పవన్, సుధీకర్, పెద్దిరాజు, పెద్దన్న, గడ్డం గంధాధర, భాస్కర్ తెలుగుదేశం కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు జాగ్రత్తగా జరుపుకోండి-సీఐ

**ముద్దనూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**



నూతన సంవత్సరం 2024 వేడుకలు నిర్వహించు కొనడంలో భాగంగా ముద్దనూరు మండల గ్రామాలు ముద్దనూరు టౌన్ నందు వాహనాలలో ఓవర్ స్పీడ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రేసింగ్, సైలెన్సర్ రిమూవల్ డ్రైవింగ్, టీనేజ్ మైనర్ డ్రైవింగ్ (18సంవత్సరాలు నిండని వ్యక్తి), గ్రూప్ రేసింగ్, స్నేక్ డ్రైవింగ్ మొదలైనవి చేసి ప్రజలకు ఇబ్బందికరంగా డ్రైవింగ్ చేసిన ఎడల వారిపైన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని, కావున ప్రజలం దరు సూచనలకు అనుగుణంగా నడుచుకోవాలని సీఐ నరేష్ బాబు కోరారు.

## ఫ్లెక్సీలలో ఫోటో ప్రచురించారని ఫిర్యాదు



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు పట్టణంలో తన అనుమతి లేకుండా టిడిపి ఆరో వార్డు ఇంచార్జ్ తాటి శ్రీనివాస్‌యాదవ్ ఫ్లెక్సీలలో ప్రచురించారని ఎర్రన్న కొట్టాలకు చెందిన రాంపల్లి రవికుమార్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. శనివారం ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో రాజన్న క్యాంటీన్ నుండి ర్యాలీగా వచ్చి మూడవ పట్టణ సీఐ వెంకటరమణను కలిసి టిడిపి నాయకులు తాటి శ్రీనివాసులుయాదవ్‌పై చర్యలు తీసుకోవాలని రవికుమార్ ఫిర్యాదుచేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డికి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఆరో వార్డులో టిడిపి నాయకుడు శ్రీనివాస్‌యాదవ్ ఫ్లెక్సీలు వెలిశాయన్నారు. అందులో ఎర్రన్న కొట్టాలకు చెందిన కొంతమంది వ్యక్తుల ఫోటోలను ఫేస్‌బుక్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని తాటి శ్రీనివాస్ యాదవ్ ఫ్లెక్సీలలో ప్రచురించి శంకర్ టీ స్టాల్ దగ్గర పెట్టారన్నారు. ఈ సంఘటనపై మూడవ పట్టణ సీఐ వెంకటరమణకు అనుమతి లేకుండా ఫోటోలు ప్రచురించిన తాటి శ్రీనివాస్‌యాదవ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశామన్నారు. స్పందించిన సీఐ వెంటనే విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొండయ్య మాదిగ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మెగా లింబ్ ఫిట్మెంట్ క్యాంప్

**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

బెంగుళూరు నగరంలోని రోటరీక్లబ్ పీణ్యా(బెంగుళూరు) వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా లింబ్ ఫిట్మెంట్ క్యాంప్ నిర్వహిస్తున్నారని ప్రొద్దుటూరు రోటరీక్లబ్ అధ్యక్షుడు శెల్లిపల్లె రాంప్రసాద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ భగవాన్ మహవీర్ వికలాంగ సాహిత్యసమితి జైపూర్ వారి సౌజన్యంతో జనవరి 3నుండి 9వ తేదివరకు జరిగే ఈ క్యాంప్‌లో 3000మందికి ఉచిత భోజనం, వసతి సౌకర్యాలతో పాటూ కృత్రిమకాళ్లు, మంచేయి, పోలియో బాధితులకు కేలిపర్స్ ఉచితంగా ఇస్తున్నారని వివరించారు. కావున అవసరమైన వారు జనవరి 2వ తేది లోపు ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ నందు ఆధార్‌కార్డు జిరాక్స్ అందచేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**

సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీకృష్ణాలయ యాదవ సేవాసమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలోప్రతి శనివారంతో పాటు పౌర్ణమిరోజున అన్నదాన కార్యక్రమం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా మైదుకూరు రోడ్డు అన్వర్‌హాల్ దగ్గర ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా అన్నదానం ప్రారంభించినప్పటి నుండి ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని తెలిపారు. ప్రజల ఆదరణ చూసి మరిన్ని రోజులు అన్నదాన కార్యక్రమాలు చేసేలా ప్రయత్నిస్తామన్నారు. అమ్మవారి ఆశీస్సులతో భవిశ్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేసే విధంగా శక్తిని అందించాలని ఆయన ఆకాంక్షించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కడుపునిండా పూజించి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్‌యాదవ్, మూడ బోయిన శ్రీనివాస్‌యాదవ్, సీతంపల్లి రమణ, బోడె ప్రసాద్, జయచంద్ర, నాయిబ్రాహ్మణ శ్రీనివాసులు, రామచంద్రారాజు, యేసునాధరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే రాచమల్లు భూమి పూజ



**ప్రొద్దుటూరు డిసెంబర్ 30, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మున్సిపాల్టీ పరిధిలోని 32వ వార్డులో 5లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిమెంట్ రోడ్డుకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో ఎన్నడు జరగని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. ఇప్పటికైన ఎక్కడైనా అభివృద్ధి చెయాల్సిన అవసరం ఉంటే వెంటనే స్థానిక కౌన్సిలర్ దృష్టికి తెచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. గత టిడిపి పాలకుల పాలన వైసిపి పాలనకు వ్యత్యాసం గమనించి మంచి చేసిన వారిని తిరిగి ఎన్నుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, కోనేటి సునంద, పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలో మౌనికారెడ్డి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలని, జేమ్స్‌పేట కాలనీలో శనివారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ జివి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మౌనికా రెడ్డి, సోదరి హరితా రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, మాజీ కౌన్సిలర్ బాగ్యమ్మ, దేవదాస్, సుబ్బరాయుడు, సత్యం, వెలవలి రవి, ఏలూరు శ్రీనివాసులు, దాసరి సంపత్, భానుమతి, పుష్పలత, రాణి, వెంకటేష్, ఇమ్మాన్యుయల్, తమ్మిశెట్టి శ్రీనివాసులు, 6వ వార్డ్ మైనార్టీ నాయకుడు కమాల్‌బాష, భగత్‌సింగ్‌కాలనీ పట్నం మాబాష, మధుబాబు, 9వ వార్డ్ కరీముల్లా, 8వ వార్డు సురసుర శ్రీనివాసులు, నందమూరి షరీఫ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిశ్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం

**భారీ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి**



**ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త**

రాష్ట్ర భవిశ్యత్తు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఆధారపడి ఉందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. దాదాపు 3000మందితో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న భవిశ్యత్తు ఉండాలన్న అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని నినాదాలతో హోరెత్తిన ప్రొద్దుటూరు తేదేపా శ్రేణులు రాజీవ్ సర్కిల్ నుండి శివాలయం మీదుగా బస్టాండ్ వరకు భారీ ర్యాలీగా వెల్లి సైకిల్ గుర్తుకు ఓటేసి రాష్ట్ర భవిశ్యత్తును కాపాడుకోవాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, కొండారెడ్డి ప్రజలను అభ్యర్దించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మా భూ సమస్యను పరిష్కరించండి

**వీరబల్లి, డిసెంబర్30, ప్రభాత వార్త :**

మండలంలోని వీరబల్లి గ్రామ పంచాయితీకి చెందిన మెరవకాడ వడ్డెపల్లెకు చెందిన రామచంద్ర, శ్రీను, శివలు తమ భూ సమప్యలను తీర్చాలని శనివారం ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాధ రెడ్డి ని కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు తమకు న్యాయం జరిపించాలని తెలిపారు. అధికారులు తమకు పలకడం లేదని, ముఖ్యంగా తాహశీల్దారు కార్యాలయంలో డిటి అసలు పట్టించుకోలేదని వారు ఆయన దగ్గర వాపోయారు. వారి సమస్యను తెలుసుకున్న ఆయన అధికారులతో మాట్లా డి వారి సమస్యను తీరుస్తానని తెలి పారు. కార్యక్రమంమలో వైసిపి నాయకులు ఆరం రెడ్డి, సుబ్బరామ రాజు జగిలిబాబు పాల్గొన్నారు.

### పాసుపోర్టు పోయినది

షేక్ మస్తాన్, తండ్రి షేక్ యూసుఫ్(లేట్), అడ్రస్: డోర్‌నెం.3/285, అరవపల్లి, నాగిరెడ్డి పల్లె గ్రామం, నందలూరు మం., అన్నమయ్య జిల్లా, ఎపి. ఇంటి నుండి నందలూరు బస్టాండుకు ఆటోలో పోతుండగా నా పాస్‌పోర్టు పోయినది. నెంబర్ ఎస్.7094289 దొరికినవారు పై అడ్రస్సుకు తెలుపగలరు.

# ముసుగేసుకున్న విచారణ ఫైలు..?

రాజంపేట,డిసెంబర్ 30,ప్రభాతవార్త:

కళ్ళు ఎదుటే తప్పులు కనపడి సాక్షాలు యదార్థంగా అధికారులు ఎదుటే కళ్లకు కట్టినట్లు కనబడుతున్నప్పట్టికీ అవినీతికి పాల్పడిన అధికారిపై చర్యలు తీసుకునేందుకు పై స్థాయి అధికారులు వ్యవహరిస్తున్న తీరు నిమ్మకు నీరెత్తినట్లు గానే ఉంది. గత కొన్ని నెలల క్రితం పలుదపాలుగా అధికారుల ఆదేశాల మేరకు రెండు జిల్లాలకు చెందిన అధికారులు ఓ అధికారి పై చేసిన విచారణలో పెద్ద స్థాయి అధికారుల వద్ద ఫైలు ముసుగేసుకొని ముదుచుకున్నట్లు తెలుస్తుంది. ఈ ఫైలు నెలల తరబడి ముసుగు తీసి విచారణ జరిపి చర్యలు గైకొనాల్సిన పై స్థాయి అధికారులు వాటి పట్ల ముసుగు తీసేందుకు భయపడుతున్నట్లు తెలుస్తుంది. పై స్థాయి అధికారులకు మరో రకమైన ఒత్తిడిలు ఏమైనా ఉన్నాయా,అన్నది పలు అనుమానాలకు దారి తీస్తున్నట్లు కనబడుతుంది.సమస్య పట్ల సంబంధిత పై స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలంటే కేవలం కొన్ని నిమిషాలు మాత్రమే సమయం పడుతుంది.అయితే అధికారుల అలసత్వం తీవ్ర జాప్యాంకు దారి తీసినట్లు తెలుస్తుంది అధికారి,చిన్న స్థాయి ఉద్యోగుల మధ్య జరిగిన చిన్నపాటి వివాదం.అధికారుల జాప్యంతో చినుకు చినుకై గాలి వానల మారినట్లు అయింది. ఇప్పటికే మూడు దఫాలుగా రెండు జిల్లాలకు చెందిన అధికారులతో విచారణకు పై స్థాయి అధికారులతో విచారణకు పై స్థాయా అధికారులు ఆదేశించి చేయించడం జరిగింది.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రవేశపెట్టిన పథకం నీరు గారి పొయినట్లైంది.దీనికి సంబంధించిన రాష్ట్ర డైరెక్టర్ అకస్మాత్తుగా కూడా తనిఖీ చేయడం కూడా జరిగినట్లు తెలుస్తుంది.అక్కడ కూడా కిట్లు కొరత వచ్చినట్లు అధికారిక సమాచారం అందింది. ప్రభుత్వం అందజేసిన సామాగ్రి కూడా పక్కదారి మళ్లించినట్లు విచారణలో తేలడం జరిగిందని తెలుస్తోంది. విచారణలో అధికారిపై వచ్చిన అవినీతి ఆరోపణలు కూడా నిజమేనని తెలిసి ఆ మేరకు విచారణ అధికారులు పై స్థాయి అధికారికి విచారణ పత్రాన్ని కూడా సమర్పించినట్లు తెలిసింది. సంబంధిత పై స్థాయి అధికారి విచారణలో తేలిన తప్పులను చూసి అధికారి సోకాజ్ నోటీసులు కూడా జారీ చేయడం జరిగింది. ఇదంతా ఒక ఎత్తైతే సోకాజ్ నోటీసులు పంపిన తర్వాత ఆ అధికారి నుంచి రిప్లై రాకపోవడమే కాకుండా మరోసారి అధికారులను విచారణకు ఆదేశించడం అధికారి తీరు దారుణంగా ఉన్నట్లు తెలుస్తుంది. అయినప్పటికీ విచారణకు వెళ్లిన అధికారులను ఎలాంటి జాప్యం జరగకుండా తక్షణమే విచారణ రిపోర్టులను అందజేయాలని కూడా ఆదేశించినట్లు తెలిసింది విచారణకు వెళ్లిన అధికారులు పరుగు పరుగున విచారణ చేసిన నివేదికులను సంబంధిత ఆర్జెడి అధికారికి అప్పగించడం కూడా జరిగినట్లు తెలిసింది. సుమారు పది రోజుల నుంచి అధికారి టేబుల్ పైనే విచారణ ఫైలు ముసుగేసుకుని కూర్చోవడం మరి దారుణంగా ఉన్నట్లు తెలుస్తుంది. బడులకు వెళ్లాల్సిన ఉపాధ్యాయులు వీరిద్దరి మధ్య సాక్షాలు సమాధానాలు సపోర్టులు చేయలేక నలిగిపోతున్నట్టు తెలుస్తుంది.దీంతో ఎన్నడూ లీవులు పెట్టని ఉపాధ్యాయులు కూడా ఏ రోజు ఎవరు ఏమి అడుగుతారని భయపడి సాధారణ సెలవులే కాకుండా మెడికల్ లీవులుపెట్టుకున్న సందర్భాలు కూడా ఉన్నట్లు తెలుస్తుంది.ఈ విషయమై ప్రభాత వార్త ఆర్జెడి వెంకటకృష్ణారెడ్డిని వివరణ కోరగా సమస్యను పరిష్కరించడం తనకు ఐదు నిమిషాలు పనేనని అయితే వివాదం ముదిరి వారిద్దరు ఎవరో ఒకరే మిగిలితే సమస్య పోతుందని సమాధానమివ్వడం దారుణంగా ఉంది.

## రామకృష్ణారెడ్డికి డాక్టరేట్ ప్రదానం

గాలివీడు, డిసెంబర్ 30(ప్రభాతవార్త):



గాలివీడు వాసి ప్రముఖ విద్యావేత్త, ఆర్కే అబాకస్ ఛైర్మన్ తాతిరెడ్డి రామ కృష్ణారెడ్డి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటీ (ఐఏఓ) వారి ఆధ్వర్యంలో హోసూర్ నందు శనివారం రామ కృష్ణారెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం అట్టహాసంగా జరిగింది. విద్యారంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది. గరుగు పల్లె పంచాయతీ ఎడవన చిన్నపల్లెలో ఒక చిన్న మధ్యతరగతి వ్యవసాయ రంగంలో పుట్టి, విద్యారంగంలో రాణించి, విద్యారంగా నికి వైవిధ్య మైన సేవలు చేసి వేలాది మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతూ గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర తాతిరెడ్డి రామకృష్ణారెడ్డిని పలువురు విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటీ(ఐఏఓ) వారు గౌరవ డాక్టరేట్‌తో సత్కరించడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

## సామాజిక బస్సు యాత్ర పేరుతో తిరగడం సిగ్గు చేటు

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

రాయచోటి,డిసెంబర్30, ప్రభాత వార్త



2019 ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలు ఏమయ్యాయని ఎక్కడ నెరవేర్చానని సిగ్గు లేకుండా సామాజిక బస్సు యాత్ర పేరుతో తిరగడం మీకే చెల్లుబాటని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ప్రభుత్వం పై మండిపడ్డారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019లో ఇచ్చిన హామీలు మ్యానుఫెస్టో అమలు కాలేదని పాదయాత్రలో ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చుకుంటూ వెళ్లాడని అవి ఎక్కడ కనబడడం లేదని అంతేగాక సంక్షేమం పేరుతో బటన్ నొక్కడం బూటకపు మాటలు చెప్పడం మాత్రమే మిగిలిందని మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి 730 హామీలు ఇచ్చారని అందులో 21 మాత్రమే అమలు చేశారని 88 పాక్షికంగా చేశారని మిగిలిన 621 హామీలు అసలే అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయని అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ఏ దిశగా అడుగులు వేస్తున్నారో తెలియడం లేదన్నారు. జగన్ మోహన్ రెడ్డికి తెలిసిందల్లా డిల్లీకి వెళ్లడం మోదీకి సలాం చేయడం తప్ప ఇంకా ఏమి తెలియదు అన్నారు. రాష్ట్ర రాజదాని అమరావతిని స్మశానంలా మార్చేశారని మండిపడ్డారు. విశాఖపట్నం రాజదాని చెప్పి ఒక్క పని కూడా చేయలేదన్నారు. ఏదైనా ప్రజలు పూర్తి స్థాయిలో గమనిస్తున్నారని రాబోయే 2024 ఎన్నికలలో టిడిపి అత్యధిక మెజారిటీతో గెలుస్తుందని ధీమీ వ్యక్తం చేశారు. కనీసం ఇచ్చిన హామీలను పక్కన బెట్టి కేవలం నవరత్నాల పేరుతో నవ మోసాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి అనేవి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు వారికి తెలిసిందల్లా ఎక్కడ దందాలు చేద్దామా డబ్బులు సంపాదిద్దామా అనే ధ్యేయంతో ముందుకు పోతున్నారే తప్ప ప్రజల కష్టసుఖాల గురించి ఆలోచన చేయలన్నా ఇంగిత జ్ఞానం కూడా లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంమలో ఆయనతో పాటు టిడిపి నాయకులు హాజరయ్యారు.

## అంగన్వాడీ పోస్టులకు మౌఖిక ఇంటర్వ్యూలు

రాయచోటి,డిసెంబర్30, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లాలో వివిధ ఐసిడీయస్ ప్రాజెక్టు పరిధలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల నియామకానికి మౌఖిక ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి శశికళ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో అంగన్వాడీ కార్యకర్తలు 20, సహాయకులు 45, మినీ అంగన్వాడీ కార్యకర్తలు 11, పోస్టులు కలవన్నారు. వీటికి డిసెంబర్ 18న ధరఖాస్తు స్వీకరించినట్లు పేర్కొన్నరు. ప్రస్తుతం ఆపోస్టులకు మౌఖికంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు రెవెన్యూ వారీగా ఇంటర్వ్యూలకు ఉదయం 10.30 గంగలకు హాజరు కావాలని వారు తెలివపారు. 1. రాయచోటి( రెవెన్యూ డివిజనల్ వారి కార్యాలయం, రాయచోటి), రాజంపేట ( సబ్ కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణం , రాజంపేట), ఇంటర్యూ నిర్వహించు తేది 4.1.24, 2. మదనపల్లె,(సమ్ కలక్టర్ వారి ప్రాంగణం, మదనపల్లె) ఇంటర్యూ తేదీ 5.1.24, అభ్యర్థులు వారి ఒరిజనల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌కు విజయవంతం చేయండి

### లివిన్ డయాగ్నస్టిక్స్ యండీ వివేకానంద రెడ్డి

వీరబల్లి,డిసెంబర్30, ప్రభాత వార్త :

ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయవాలని మండల వైసిపి నాయకుడు గాలివీటి వీరనాగిరెడ్డి, లివిన్ డయాగ్నస్టిక్స్ అధినేత గాలివీటి వివేకానంద రెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైధానంలో ఏర్పాటు చేసిన వీరబల్లి క్రికెట్ క్లబ్ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి చిన్నాన్న దివంగత నేత మాజీ జెడ్పీటీసీ గాలివీటి రామక్రిష్ణారెడ్డి జ్ఞాపకార్థం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికే దాదాపు 45 టీములు వచ్చినట్లు వారు తెలిపారు. టీమ్ కెప్టన్లు అందరూ 2వ తేదీ సాయంత్రం జూనియర్ కళాశాలకు రావాలన్నారు. అదేరోజు ప్రాంగణంలో పిక్చర్స్ వేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో అభ్యర్థులందరూ తప్పని సరిగా వీరబల్లి మండలనాకి చెందినవారు అయి ఉండాలన్నారు. క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలన్నారు. వీరబల్లి మండలంలో పని చేస్తున్న ఉద్యోగస్తులు కూడా అర్హులు అన్నారు. కార్యక్రమంలో వీరబల్లి క్రికెట్ క్లబ్ సభ్యులు శ్రీనివాసులు, మల్లికార్జున, సత్య కుమార్, భాస్కర్, నరేష్, ఆర్గనైజర్స్ రామా, భాస్కర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రమేష్ కుమార్ రెడ్డి



రాయచోటి,డిసెంబర్30, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లా రమేష్ కుమార్ రెడ్డి యువసేన అధ్యక్షుడు కొవ్వూరు దివ్యకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం రాయచోటి నియెజకవర్గ టిడిపి ఇంచార్జ్ రమేష్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో రాయచోటి నియోజకవర్గం నుండి తెలుగుదేశం అభ్యర్థిగా రమేష్ కుమార్ రెడ్డి బారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోనికి వెళ్లాయని ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా చంద్రబాబునాడును మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని ఆశగా ఉందని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

## సమస్యలపై మున్సిపల్ కార్మికులు 3నుంచి సమ్మె

మదనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :



మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలంటూ జనవరి 3వ నుంచి సమ్మె చేపట్టనున్నట్లు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, ప్రసాద్‌లు తెలిపారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమీషనర్ ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పారి శుద్ధ్య కార్మికుల సమస్యలపై ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం లేకపోవడంతో సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో ముఖ్య మంత్రి కార్మికులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోవడం, మంత్రితో జరిపిన చర్చలు కూడా విఫలం కావడంతోనే సమ్మెకు పూనుకొంటున్నామన్నారు. న్యాయ బద్ధమైన సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు చేసినా ప్రయోజనం లేకపోవడం తో సమ్మెకు పూనుకున్నట్లు తెలిపారు. 3లోపు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తే సమ్మెను విరమింప చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, పృద్విరాజ్, మధు, వాసు, లోకేష్, శ్రీనివాసులు, భాగ్యమ్మ, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలసిన జనసేన రాందాస్‌చౌదరి

మదనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :



కుప్పం పర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ను జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి శనివారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ పొత్తుతో పోటీ చేస్తుండడంతో ఆయనను కలవడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో ఇరుపార్టీలు సంయుక్తంగా పోటీ చేసి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చంద్రబాబునాయుడుకు, జనసేన పార్టీ వ్యవస్తాపకులు పవన్‌కళ్యాణ్ కు జనాకర్షణ రోజు రోజుకు పెరుగుతోందన్నారు. ప్రజా వ్యతిరేక విధనాలే ఈ రెండు పార్టీలను గెలిపిస్తాయన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు జంగాల శివరామ్, అడపా సురేంద్ర, సనావుల్లా, జగదీష్, చంద్రశేఖర్, జంగాల గౌతం తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు స్కూల్‌లో వైద్యబృందం పర్యటన



మదనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాల, వృద్ధాశ్రమంలో శనివారం వైద్యబృందం పర్యటించారు. పట్టణంలోని సొసైటి కాలనీలో ఉన్న సహస్ర ఆర్థోపెడిక్ ఆసుపత్రి అధినేత డాక్టర్ రామిరెడ్డి, ఫిజియో థెరపిస్టు అశోక్‌కుమార్, టెక్నీషియన్ శంకర్ వెలుగుస్కూల్‌కు విచ్చేసి వృద్ధులు, దివ్యాంగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకొన్నారు. వైద్యంకు సంబంధించి వారికి నిత్యం అందుబాటులో ఉంటామని తెలిపారు. నెలకు రెండు పర్యాయాలు స్కూల్‌ను సందర్శించి ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, వృద్ధులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

మదనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేత నం అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జనవరి 2న ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమం ఉంటుం దన్నారు. ఆశాలను తక్కువ చేసి మాట్లాడితే సహించేది లేదన్నారు. ఎన్నో ఏళ్ళుగా గర్భవతులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు వైద్యసేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలను చులకనగా మాట్లాడడం మానుకోవాలన్నారు.

## బిజెపి నాయకునిపై దాడి హేమమైన చర్య

### మొరుసుకాపు నాయకులు





మదనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె బిజెపి నాయకులు, మొరుసుకాపుకు చెందిన గోపాల్‌రెడ్డిపై దాడి చేయడం హేమమైన చర్య అని నియోజకవర్గ మొరుసుకాపు నాయకులు తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు సురేంద్రరెడ్డి, శివారెడ్డి, రమేష్‌రెడ్డి, ప్రతాప రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి, జయరామ్‌రెడ్డి, వెంటకేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ గోపాల్‌రెడ్డిపై విచక్షణా రహితంగా దాడి చేసిన వారిపై పీడియాక్టు నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేయాలన్నారు. దాడి జరిగేటపుడు తాగునీరు ఇవ్వాలని దండం పెట్టినా కనికరించకుండా దాడి చేయడం బాదాకరమన్నారు. దాడికి పాల్పడ్డవారిపై కఠినమైన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మొరుసు కాపులపై దాడిచేస్తే సహించేది లేదన్నారు. నియోజకవర్గంలో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## కొత్త సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి

రామసముద్రం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపకోవాలని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ఏడాదిలో అందరూ సంతోషంగా జరుపుకోవాలని ప్రజలు పేకాట, కోడి పందాలు వనంటి జూదాలకు వెళ్ళకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



నిమ్మనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె, మండలం దిగువపల్లె సమీపంలో బాహుదా నది నుంచి ఇసుకను శనివారం అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ రామ క్రిష్ణ తెలిపారు. అదే విధంగా ట్రాక్టర్ యజమాని వాల్మీకి పురం మండలం విఠలం నివాసి సురేష్‌కుమార్, డ్రైవర్ రెడ్డిశేఖర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## మిట్స్‌లో స్పోర్ట్స్‌క్లబ్‌చే ఇంట్రామురేల్స్ పోటీలు



కురబలకోట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

మిట్స్ లో స్పోర్ట్స్‌క్లబ్‌చే ఇంట్రామురేల్స్ పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల జీవితాల్లో ప్రధాన పాత్ర పోషిస్తాయి అన్నారు. క్రీడలతో విద్యార్థులు ఆరోగ్యకంగా ఎదగాలని తెలిపారు. విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు స్పోర్ట్స్ ఉపయోగపడుతాయని అన్నారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు వాలీబాల్, కబ్బడి, బాడ్మింటన్, క్యారంబోర్డు, త్రోబాల్, చెస్ తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు మెడల్స్, ప్రశంసాపత్రాలను నిర్వహించినారు. కార్యక్రమంలో ఫిజికల్‌డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, కోఆర్డినేటర్ సమీనా పాల్గొన్నారు.

## కోడిపందెంరాయుళ్ళు 9మంది అరెస్టు

నిమ్మనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :



నిమ్మనపల్లె మండలం బండ్లపై పంచాయితీలో గ్రామ సమీపంలో శనివారం కోడిపందెం ఆడుతున్న 9మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. వీరితో పాటు రూ.4480లు, రెండు కోళ్ళను సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

## జనవరి ఫస్ట్‌కు పోలీసులు హెచ్చరిక

నిమ్మనపల్లె, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

నూతన సంవత్సరం సందర్భంగా జనవరి ఫస్ట్‌కు మండల వాసులకు పోలీసులు, ఎస్ఐ రామక్రిష్ణ పలు సూచలను హెచ్చరికలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి ద్విచక్రవాహానాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, బహిరంగ ప్రదేశాల్లో కేక్‌లు వంటివి కట్ చేయడం నిషేధించామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు చేస్తామని ఆయన తెలిపారు. అదే విధంగా మండల వాసులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్‌సి, ఎస్‌టిల సమస్యల పరిష్కారానికి కృషి



కురబలకోట, డిసెంబర్ 30 ప్రభాతవార్త :

ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలు పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఎంపిపి దస్తగిరిసాబ్, తహశీల్దార్ భీమేశ్వర్‌రావులు తెలిపారు. శనివారం మండలంలోని కురబలకోట గ్రామం గుట్టకిందపల్లె దళితవాడ, కాలనీ వాసులతో పగడాలవారి పల్లెలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో పౌరహక్కుల సమావేశం నిర్వహించారు. గుట్టకిందపల్లె, ఎస్‌సికాలనీల్లోని వీదిలైట్లు, శ్మశానస్థలం, తాగు నీరు, కమ్యూనిటి హాలు, ఫించన్లు తదితర సమస్యలపై దళితులు అధికారుల దృష్టికి ఈ సమావేశంలో తెలియజేశార. బాల్యవివాహాలు చేసుకోరాదని అక్రమ మద్యం అమ్మకాలు చేయరాదని, పాఠశాలల్లో అంగన్‌వాడీస్కూల్‌లో మధ్యాహ్న భోజన తదితర అంశాలపై అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఆర్ఐ సుగుణ, ఏఓ రాధ, ఏపిఓ వెంకటేష్, విఆర్ఓ సురేంద్ర రెడ్డి, దళిత నాయకులు రమణ, సురేంద్ర, రెడ్డప్ప పాల్గొన్నారు.

## నూతన సంవత్సరానికి ప్రత్యేక బస్సులు

పీలేరు, డిసెంబరు 30 ప్రభాతవార్త

నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని పీలేరు డిపో పరిధిలో నాలుగు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీఎం బండ్ల కుమార్ తెలిపారు. పీలేరు - సదుం రెండు బస్సులు, పీలేరు- తలకోన రెండు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక బస్సులను ఆదరించి దైవ కపకు పాత్రులు కావాలని కోరారు.

## తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలి

కేవి.పల్లె, డిసెంబరు 30 ప్రభాతవార్తః

తప్పుల లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలని పీలేరు నియోజకవర్గ ఎన్నికల అదికారి గోపాలకష్ణ అన్నారు. తహశీల్తారు కార్యాలయంలో ఓటర్ల జాబితా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం-7 విషయంలో జాగ్రత్తగా ఉండాలని సరైన ఆధారాలతో తొలగించాలన్నారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామనానసరు. ఈకార్యక్రమంలో తహశీలానదరు నరసింహులు

## చంద్రబాబును సన్మానించిన జనసేన ఇన్‌చార్జి దినేష్

### కిశోర్‌కుమార్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించకుంటాం దినేష్



పీలేరు, డిసెంబరు 30 ప్రభాతవార్త

తెదేపా అధినేత, మాజీ సీఎం ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, మహిలా నాయకులు కార్యకర్తలు కలిశారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రం, ప్రత్యేక హోదా, పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు మహిళలు ఆర్థిక ఎదుగుదల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, అబివద్ధి సంక్షేమం దష్టిలో ఉంచుకుని జనసేన పార్టీతో పొత్తు కుదుర్చుకున్నామని, 2024 ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గ పరిధిలో తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేయాలని సూచించారు. అనంతరం బెజవాడ దినేష్ చంద్రబాబును శాలువాలతో సత్కరించారు. దినేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అహర్నిశలు కష్టపడి తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవి, అస్లాం, ప్రభాకర్, బాలాజీ, విజయ, గంగాధర్, హర్ష, రవి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత గ్రామాలలో వసతులు కల్పించండి

### ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్



పీలేరు, డిసెంబరు 30 ప్రభాతవార్త

మండలంలోని ముదుపులవేముల గ్రామం విద్యానగర్‌లో శనివారం ఉదయం తహశీల్దారు ధనుంజయులు అద్యక్షతన సివిల్స్ రైట్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిటీ జీవో ప్రకారం ప్రతి నెల చివరన దళిత గ్రామాల్లో సివిల్స్‌రైట్స్‌డే నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దళితుల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా ఎవరైనా ప్రవర్తించి కులం పేరుతో దూషిం చిన దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సమాజంలో మానవులంతా ఒక్కటేనని కులమత తారతమ్యాలు లేకుండా జీవించాలన్నారు. దళితుల అభివద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అనర్హులైన వారు ఆపథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎంఎస్‌పీ పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా అర్హులైన డప్పు కళాకారులు పింఛన్లు, హౌసింగ్ ఇళ్లకు నోచుకోలేదని, గద్దికుంటపల్లెలో పురాతనం నుంచి స్మశాన వాటిక ఉంది. దానిని ప్రభుత్వ రికార్డులలో నమోదు చేయాలన్నారు. ముదుపుల వేముల గ్రామాల్లో స్మశాన వాటికకు స్థలం చూపించాలని కోరారు. దళితుల అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి, వెలుగు ఏపీఎం లక్ష్మణరెడ్డి, ఉపాధి పీఓ మహేశ్వరి, అన్నిశాఖల అధికారులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారించాలని వినతి



కేవి.పల్లె, డిసెంబరు 30 ప్రభాతవార్త

మండలంలోని సమస్యలు పరిష్కరించాలని భూగర్భ అటవీ శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారిని తిరుపతిలోని స్వగహంలో మండల జడ్పీటీసీ సభ్యురాలు గజ్జల శ్రుతిశీనురెడ్డి కలిసి మండల సమస్యలు విన్నవించి మండలం మారుమూల ప్రాంతంలో కనీస సౌకర్యలకు ప్రజలు దూరంగా ఉన్నారన్నారు.. జగనన్న కాలనీలో కనీస వసతులు కల్పించాలని కోరారు. జడ్పీటీసీతో పాటు మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి ఉన్నారు.

## జ్వరాల బారిన పడిన రోగులకు రక్త పరీక్షలు

కలికిరి, డిసెంబరు 30 ప్రభాతవార్తః



అన్నమయ్య జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో వైద్య సిబ్బంది జ్వరాల బారిన పడిన రోగులకు రక్తపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా సచివాలయ ఏఎన్ఎం రమాదేవి మాట్లాడుతూ గ్రామాలలో మలేరియా, డెంగీ జ్వరాల బారిన పడకుండా వారిని కాపాడేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలలో భాగంగా రక్త పరీక్షలు చేయాలని ఆదేశించినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్త మంజుల,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోషకాహారం, ఉపాధికి స్థిరమైన సాధనం పుట్టగొడుగుల పెంపకం

## వైస్‌ఛాన్సలర్ డాక్టర్ జానకిరామ్




రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 30 ప్రభాతవార్త

డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ ఉద్యాన కళాశాల అనంతరాజుపేట ఆధ్వర్యంలో ఎస్‌టి సబ్‌ప్లాన్ ద్వారా ప్రాజెక్టులో భాగంగా కోడూరు, ఓబులవారిపల్లె మండలాలకు చెందిన వై.కోట, తిరుగుడుపల్లె, అరుంధతివాడ, వెంకటరెడ్డిపల్లె గ్రామాల రైతులకు పుట్టగొడుగుల పెంపకంకు సంబంధించిన పనిముట్లను, కెమికల్స్‌ను వైస్‌ఛాన్సలర్ డాక్టర్ జానకిరామ్ విశ్వవిద్యాలయం చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కార్బండిజం, వేపనూనె, మిలాథిన్, పుట్టగొడుగుల స్పాన్ ముస్‌స్ప్రెట్లెట్ స్ప్రేయర్, పోస్ పైపు, పాలిథిన్ కవర్లు, కొవడలి, బక్కెట్, ట్రే తదితర పనిముట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.గోపాల్ మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం ద్వారా జీవనోపాధి, ఆరోగ్యం పొందవచ్చునని, ఇచ్చిన ఇన్‌పుట్స్‌ను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.శ్రీనివాసులు, రిజిస్ట్రార్ డాక్టర్ కెఎన్ నారంనాయుడు, డైరెక్టర్ ఆఫ్ రీచర్స్ కరుణశ్రీ, ప్రధాన శాస్త్రవేత్త, డాక్టర్ సిహెచ్ రూత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన కళాశాల ఆచార్యులతో బోధనేతర సిబ్బందితో వైస్‌ఛాన్సలర్ డాక్టర్ పి.రాజారాం, అకడమిక్ పరిశోధన విషయాల గురించి చర్చించారు. కళాశాల ఆచార్యులందరికి, విద్యార్థులకు, రైతులకు ఉపయోగపడే రీతిలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కళాశాల అసోసియేషన్ డీన్, ఆచార్యులను చక్కటి భాషా ప్రావీణ్యతను కనబరుస్తున్న సిహెచ్ రూత్‌ను అభినందించారు.

# జీవో నెంబరు 117ను రద్దుచేయాలని చంద్రబాబుకు వినతి

## నోబుల్ టీచర్సు అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రెడ్డిరమేష్



పీలేరు, డిసెంబరు 30 ప్రభాతవార్తః

జీవోనెంబరు 117ను రద్దుచేసి విద్యావ్యవస్థను కాపాడాలని తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం, ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం రాత్రి నోబుల్ టీచర్సు అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు రెడ్డి రమేష్ తమ సంఘం సభ్యులతో వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో డీఎస్సీ నిర్వహించి టీచర్సు పోస్టులు భర్తీచేయాలని, 5వ తరగతి వరకు మాతబాషను అమలు చేస్తూ ఇంగ్లీషు మీడియంతో పాటు సమానంగా తెలుగుబాషను కూడా అభివద్ధి చేయాల్సిన అవసరముందని కోరారు. చంద్రబాబు స్పందిస్తూ తెదేపా అధికారంలోకి రాగానే ప్రతి సంవత్సరం టీచర్ పోస్టులపై డీఎస్సీ నిర్వహిస్తూ పోస్టుల భర్తీ చేస్తామని అలాగే తెలుగుబాషను ప్రవేశపెడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. జీవో నెంబరు 117ను రద్దుచేయాలని పలు సమస్యలపై ఉపాధ్యాయులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించినట్లు తెలిపారు. 5వ తరగతి వరకు ప్రాథమిక విద్య , మాతబాషలో ఉండాలని సుప్రీంకోర్టు సూచనలు జగన్‌మోహన్‌రెడ్డి తుంగలో తొక్కారని తెలియజేశారని అన్నారు. మాతబాషను దూరం చేసి ఇంగ్లీషు విద్యను ప్రవేశపెట్టడాన్ని చూస్తుంటే మనం తెలుగు రాష్ట్రంలో ఉన్నామా లేదా విదేశాల్లో ఉన్నామా అంటూ స్పందిచా రన్నారు. రాబోయే భావితరాలకు పిల్లలు తెలుగు మాట్లాడటం మానేసి మాతబాషను మరచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన సూచనలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జయప్రకాష్‌నాయుడు, వాసుదేవనాయుడు, హరి ప్రసాద్, సురేష్, భాస్కర్‌రెడ్డి, రాజేశ్వర్, ధనుంజయ, సుధాకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ నుంచి రివార్డును అందుకున్న ఎస్సై తిప్పేస్వామి



కలకడ, డిసెంబరు 30 ప్రభాతవార్తః

అన్నమయ్య జిల్లా ఎస్పీ కష్ణారావు చేతులమీదుగా కలకడ ఎస్సై తిప్పే స్వామి నగదు రివార్డును జిల్లా కేంద్రం రాయచోటిలో శనివారం అందు కున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడి 11 సంఘటనలకు కారకులైన ఐదు మందిని అరెస్టు చేయడంలో ప్రధాన పాత్ర నిర్వహించి 268 గ్రాములు రికవరీ చేయడం జరిగింది. ఆబంగారం విలువ సుమారు రూ.15 లక్షలు నిందితుల అరెస్టులో చాకచక్యంతో వ్యవహరించడంతో ఈఅవార్డు దక్కింది, కలకడ సీఐ నాగేంద్ర పోలీసు సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు ఆయనను అభినందించారు.

# సచివాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు




మైదుకూరు డిసెంబరు 30, ప్రభాతవార్త

గత 19రోజుల నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తుంటె మాగురించి ఆలోచించకుండా సచివాలయ ఉద్యోగులతో అంగన్వాడీ కేంద్రాలు తెరిపిస్థామని ప్రభుత్వం చెప్పడం ఆచ్చర్యంగా ఉందన్నారు.శనివారం అంగన్వాడీలు ర్యాలీగా బయలుదేరి 9వసచివాలయాన్ని ముట్టడించారు.ఈ సంధర్భంగా యూనియన్ నాయకురాలు జి.లక్ష్మీదేవి.చెన్నమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలు సమ్మె చెస్తుంటే 1వ తేది నుండి ప్రభుత్వం సచివాలయ సిబ్బంది చేత పనులు చేపిస్తామనడం సరికాదని సచివాలయ సిబ్బంది మాకు వ్యతీరేకంగా అంగన్వాడీ కేంద్రాలు తెరిచి మా పొట్టకొట్టె ప్రయత్నం చేయెద్దని విజ్ఞప్తి చేశారు. సచివాలయ అధికారులు మావిధి విధానాలు తెలుసుకోవాలని వేరొకరి విధుల్లోకి చోరబడే ప్రయత్నం చేయడం సరికాదని వారన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శివ కుమార్, ఎఐటి యుసి నియోజకవర్గ నాయకులు శ్రీరాములు,శివరాం సిపి యం మండల కార్యదర్శి షరీఫ్,సిఐటియు నాయకులు జహంగీర్ భాషా, అంగన్వాడీ నాయకు రాళ్ళు అనూష,రిజ్వానా,రమాదేవి, లతా పాల్గొన్నారు.

# అంగన్వాడీల సేవకే అంకితమవుతా : పంతగాని



రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 30 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 18వ రోజు కావడంతో రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ అంగన్వాడీలతో సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో అల్పసంతోషులైన అంగన్వాడీలకు న్యాయమైన కోర్కెలు తీర్చడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విఫలం చెందారని వారి సేవలను గుర్తిస్తూ వారికి భోజన ఏర్పాట్లు చేయడం, వారితో కలిసి భోజనం చేయడం పూర్వజన్మ సుకృతమని పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. వారి కోసం అర్ధరాత్రిలో ఫోన్ చేసినా వారికొరకు సేవలు అందిస్తానని పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, అమర్, కూని చంద్రయ్య, కస్తూరి దినేష్, మందపాటి శంకరయ్య, చిగురుపాటి శంకరతో పాటు అంగన్వాడీలకు మద్ధతు తెలుపుతున్న కమ్యూనిస్టుపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వికసిత భారత సంకల్పయాత్ర




నందలూరు, డిసెంబరు 30 ప్రభాతవార్త

'వికసిత భారత సంకల్పయాత్ర' కార్యక్రమం ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న సుపరిపాలన గురించి దేశవ్యాప్తంగా మూల మూలన ఉన్న పల్లెల్లో సైతం గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీనవర్గాల కోసం అమలు చేస్తోన్న 17 సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నుల గురించి ఆయా వర్గాల ప్రజల్లో అవగాహన కలిగించి పథకాలు అందని అర్హులకు పథకాలు అందేలా చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ఏమేం పథకాలు అందిస్తోందో తెలియజేయడానికి శనివారం పాటూరు పంచాయతిలో స్థానిక సచివాలయం ఆవరణంలో నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి పరిధిలోని క్రీడా మైదానంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ అరిగె రాం ప్రసాద్ హాజరయ్యారు. కార్యక్రమానికి కన్వీనర్ ఆదినారాయణ, గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు మస్తానయ్య, స్థానిక సీనియర్ బిజెపి నాయకులు విఠల్ స్వామి, చుక్కా శ్రీనివాసులు, మురళి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎఇ, ఆరోగ్యశాఖ నుంచి మెడికల్ ఆఫీసర్, ఆరోగ్య సిబ్బంది, రెవెన్యూశాఖ నుంచి స్థానిక విఆర్ఒ, సహకార బ్యాంకు సిబ్బంది, హౌసింగ్‌శాఖ సిబ్బంది, ఎంపిడిఓకి బదులుగా ఇంచార్జి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.

# శేషన్నగారిపల్లెలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ



రాజంపేట అర్బన్, డిసెంబరు 30 ప్రభాతవార్త

మండలంలోని శేషన్నగారిపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని పార్టీ గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యనాయుడు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశంపార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఎంత అవసరమో వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలు చంద్రబాబు నాయకత్వంలో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఆదరించాలని విజ్ఞప్తి చేస్తూ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేషన్నగారిపల్లె బిఎల్ఎ ఎద్దులపల్లె హరి, పతమూరి వెంకటయ్యనాయుడు, కోనంకి జయరామయ్యనాయుడు, చెంగయ్యనాయుడు, పసుపులేటి పెంచలయ్య, సునీల్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహార యాత్రకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు

బద్వేలు, డిసెంబరు 30 ప్రభాతవార్త :

శ్రీహరి కోటలో సోమవారం ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ లాంచర్‌ను ప్రయోగించనున్నారు. దీనిని తిలకించేందుకు బద్వేలు డిపోనుంచి ప్రత్యేకంగా రెండు బస్సు సర్వీసులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి టికెట్ ధర 800లు కాగా రాకెట్ లాంచింగ్ అనంతరం సూళ్లూరు పేట అమ్మవారి గుడి, పులికాట్ సరస్స, నేలపట్టు పక్షుల నివాసక్షేత్రం, పెంచల కోన చూపిస్తామని డిపోమేనేజర్ తెలపారు. వివరాలకు 9959225779, 7382867104,7337492816 నంబర్లను సంప్రదించాలన్నారు.

# బీజేపీ ప్రభుత్వ అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

## - అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయిలోకేష్



గాలివీడు, డిసెంబర్ 30(ప్రభాతవార్త):

బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని గ్రామాల ప్రజలకు వివరించాలని అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయిలోకేష్ బీజేపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శనివారం గాలివీడులో పర్యటించిన ఆయన మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, శక్తి కేంద్ర ప్రముఖులు, బూత్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వికసిత్ సంకల్ప యాత్రలో భాగంగా బీజేపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి ని వివరిస్తూ 2024 సార్వత్రిక ఎన్నికలలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బీజేపీ జిల్లా అధికార ప్రతినిది భాస్కర్‌రెడ్డి మండలంలోని పలు సమస్యలపై జిల్లా అధ్యక్షులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ చంద్రమౌళి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కృష్ణయాదవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గంటా నరహరి ఆధ్వర్యంలో రేపు అన్నా క్యాంటిన్ ప్రారంభం




రాజంపేట అర్బన్, డిసెంబరు 30 ప్రభాతవార్త

రాజంపేట పట్టణంలో తెలుగు దేశంపార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నేత గంటా నరహరి ఆధ్వర్యంలో నూతన సంవత్సర ప్రారంభం నుంచి ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. శనివారం ఆర్ఎస్ రోడ్డులోని రిలయన్స్‌మార్ట్ పక్కనే అన్నా క్యాంటిన్‌ను ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను గంటా నరహరి పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. జనవరి 1 నుంచి క్యాంటిన్ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు మానసపుత్రిక అయిన అన్నా క్యాంటిన్‌ను ప్రారంభిస్తున్నామన్నారు. పార్టీ నాయకులు, కార్య కర్తలు, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్యనాయుడు, సిద్ధవటం నేత నాగమునిరెడ్డి పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం



బద్వేలు రూరల్, డిసెంబరు 30 ప్రభాతవార్త

అన్నంపరబ్రహ్మస్వరూపమని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కేవి.సుబ్బారావు , మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్‌తో పాటు పలువురు అన్నారు. ధనుర్మాసం పురస్కరించుకుని శనివారం నెల్లూర రోడ్డులో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి కొబ్బరికాయ సమర్పించి భక్తిని చాటుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు బలిజసంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు (డి.వి), సతీమణి రేవతి కుటుంబ సభ్యుల సహకారంతో అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వారికి ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ దాన, ధర్మాలకు ప్రతీకగా, కష్టాలో ఉన్నవారికి చేయూతనిస్తూ అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటు బద్వేలు ప్రాంత ప్రజల మన్ననలు పొందిన దద్దం వెంకటేశ్వర్లు సేవలు మరువలేని వన్నారు. ఇటీవల స్వామివారి శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొని జిల్లాస్థాయి లో కార్యక్రమంలో నిర్వహించడంలో ఆయన కూడా పాల్గొని కీలక పాత్ర వహిస్తూ శ్రీవారి సన్నిధిలో స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులకు అన్న ప్రసాదానికి సహకరించడం సంతోషకరమని వారి సేవలను వారు అభినందించారు. మరికొంతమంది భక్తులు కూడా పాల్గొని స్వామి వారి అన్న ప్రసాద వితరణకు సహకరించాలన్నారు. ఆలయ ప్రాంగణం ముందు నిర్మాణం చేపడుతున్న ఆర్చి నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చి విరాళలాలకు సహకరించాలన్నారు. వివరాలకు 9110740657 సంప్రదించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు సాకి ఈశ్వరయ్య, రామకోటి రాజు, శ్రీనివాసులు,ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, బ్రహ్మదేవుని యర్రంరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పెద్ది మెన్స్‌వేర్ పెద్ది సుధాకర్, కొంకుల రమణ,శింగంశెట్టి వెంకటసుబ్బయ్య, దద్దం నాగార్జున, కుప్పాల మురళి, వీహెచ్‌పీ అధ్యక్షులు కొండపల్లి సుభాష్‌కుమార్, 8వ వార్డు ఇన్‌చార్జ్ బోయల కుంట్ల ఖాజావలి, దాదా, ఎల్ఐసి సుబ్బయ్యలు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాలు రావాలంటే తెదేపాను గెలిపించాలి

## నియోజకవర్గ ఇన్‌చార్జి కిశోర్‌కుమార్‌రెడ్డి



కలికిరి, డిసెంబరు 30 ప్రభాతవార్త

రాష్ట్రంలో యువకులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు రావాలంటే జరగబోయే ఎన్నికలలో తెదేపాను గెలిపించాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రజలను కోరారు.శనివారం మండలంలోని మనోళ్లపల్లె, సంద్రావారిపల్లె, పంచాయతీలలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను ప్రజలకు అందించి జరగబోయే ఎన్నికలలో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జాబీద, కలికిరి మండలం తెదేపా అధ్యక్షులు నిజాముద్దీన్, మాజీ ఎంపీపీ రహంతుల్లా, తెదేపా సీనియర్ నాయకులు ముస్తఫా హజరత్, మైనారిటీ నాయకులు జాఫర్ హజరత్, నాయకులు సహదేవరెడ్డి, వాటర్‌షెడ్డు రవి ,జనార్ధన్‌గౌడ్ తెదేపా క్లస్టర్ ఇన్చార్జి వాసునూరి చంద్రశేఖర్, నాయకులు చల్లయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైరిస్క్ గర్భవతుల పట్ల జాగ్రత్తలు తీసుకోండి

## రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విధ్యాసాగర్



రాయచోటి,డిసెంబర్30, ప్రభాత వార్త :

హై రిస్క్ గర్భవతుల పట్ల వైద్యాధికారులు వైద్య సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వైద్యాఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ విధ్యాసాగర్ కోరారు. ఐరిస్ గర్భవతుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిర్వహణ పై జిల్లాలోని పిహెచ్‌సి ల వైద్యులకు శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా ఆయన హజరయ్యాయరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమోదు చేసుకున్న గర్భవతులలో సాధారణ చెక్ అప్ ల ద్వారా అనుమానం ఉన్న గర్భవతుల ను హై రిస్క్ గర్భవతిగా గుర్తించి ఉన్నత ఆసుపత్రికి రెఫర్ చేయాలని తెలిపారు.

# అధ్వాన స్థితిలో జగనన్నా ఆవాస గృహాలు

## బిజెపి ఇంచార్జ్ గొర్రె శ్రీనివాసులు



ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త

స్థానిక పొట్టిపాడు రోడ్డులో గల జగనన్నా గృహాలు అధ్వానస్థితిలో ఉన్నాయని, ప్రాధమిక ప్రమాణాలు కూడ పాటించలేదని బిజెపి ఇంచార్జ్ గొర్రె శ్రీనివాసులు విమర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి జగనన్నా కాలనీలో వెయ్యి ఇళ్లు పూర్తి అయ్యాయని వాటిని లబ్దిదారులకు త్వరలో పంచుతామని బహిరంగంగా చెప్పారని ఇందులో నిజనిజాలు వెలిసి తీసేందుకు పార్టీ నాయకులతో కలిసి మీడియా తీసుకువెల్లి శనివారం పొట్టిపాడు రోడ్డులోని జగనన్నా కాలనీని సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లా డుతూ అంతపెద్ద కాలనీలో కేవలం నాలుగు ఇళ్లు మాత్రమే పూర్తయ్యే దశలో ఉన్నాయని, మిగిలిన ఇండ్లలో ఏ ఒక్కటి కూడ పూనాది దశ దాటలేద న్నారు. నిర్మాణానికి వాడుతున్న ఇటుక రాళ్లు పూర్తి నాసిరకంగా ఉన్నాయని వర్షపునీటికే కరిగిపోయేలా ఉన్నాయని, ఇలాంటి నాసిరకం ఇటుకలతో ఇళ్లు నిర్మిస్తే ఆ ఇళ్లు ఎన్ని రోజులు ఉంటాయని ప్రశ్నించారు. వైకాపా నాయకులు తమ సొంత ఇళ్లకు ఇలాంటి నాసిరకం ఇటుకలు ఉపయోగిస్తారా అని ప్రశ్నించారు. నాలుగు ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారులతో ఆయన మాట్లాడగా వారు సొంత నిధులతో అదనంగా ఖర్చు పెట్టి ఈ ఇళ్లను పూర్తిచేసుకుంటున్నామని వెల్లడించారు. ప్రభుత్వ మిచ్చిన సొమ్ము ఏ మాత్రం సరిపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లకు వేసిన పునాధులు, భీములు బీటలు వారాయి అవి ఇంటి నిర్మానానికి ఎందుకు పనికి రాకుండా పోయాయన్నారు. ఇంత అధ్వానమైన స్థితిలో ఉన్న ఇళ్లను త్వరలో ఎమ్మెల్యే ప్రజలకు ఎలా పంచుతారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే చెప్పే మాటలు విని మోసపోవద్దు అని నిజనిజాలను ప్రత్యక్షంగా పరిశీలించి తెలుసుకోవాలని ఆయన నియోజికవర్గ ప్రజలను కోరారు. ప్రధానమంత్రి ఆవాస్ యెజన కింద భారత ప్రధాని మోడి ఈ జగనన్నా కాలనీలకు నిధులు ఇస్తున్నారని కానీ ఆ నిధులను వైకాపా వారు ఇలా బోంచేసి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవినీతి దర్యాప్తు చేయాలని తాము కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుబ్రమణ్యం, ప్రొద్దుటూరు రూరల్ మండల అధ్యక్షులు కంబగిరి, బిజెపి నాయకులు వద్ది సుబ్బన్న, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు గొర్రె కృష్ణ, ఉలసాల రామచంద్రుడు, రూరల్ మండల కార్యదర్శి సంజీవ్‌కుమార్, ఓబీసీ మోర్చా నాయకులు రమణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సారధిని ఆశీర్వదించండి

## ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, డిసెంబరు 30 ప్రభాతవార్త

పీలేరు సంక్షేమ పథకాల సారధిని మరోసారి మనసారా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సచివాలయం -3 పరిధిలో తిరుపతి రోడ్డు మార్గంలోని బండ్లవంక , పుట్ట దగ్గర తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ పథకాలు చదివి వినిపించారు. ప్రతి గడపలోను సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులందరికి అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రతి ఒక్కరు అభివద్ధిని చూసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈకార్యక్రమంలో వైస్ఎంపీపీ ఎన్వీచలపతి, హబీబ్‌బాషా, సురేష్‌కుమార్‌రెడ్డి, జీవిద్, భాస్కర్‌రెడ్డి సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పాల్గొన్నారు.

# ముగిసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



వీరబల్లి,డిసెంబర్30, ప్రభాత వార్త :

మండలంలో గత వారం రోజుల నుండి వికసిత్ భారత్ సంకల్పయాత్ర శనివారం రోజుతో ముగిసింది. ఆఖరి రోజైన తాటిగుంటపల్లె పంచాయితీలోని షికారు పాళెంలో అదేవిధంగా మట్లి గ్రామ పంచాయితీలోని సచివాలయం దగ్గర నిర్వహించడం జరిగింద. ఈ కార్యక్రమాలలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి గ్రామాలలో అవగాహన సమావేశాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆఖరి రోజైన తాటిగుంట పల్లె గ్రామ సర్పంచ్ గోపీనద్ రెడ్డి, మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జునాచారిల అధ్యక్షతన అవగాహన సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్రం అందిస్తున్న 17 రకాల పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలను కొనియాడారు. ఆరోగ్యానికి సంబంధించి ఆయుష్మాన్ భవ పథకం ద్వారా పేద ప్రజలకు ఐదు లక్షల విలువగల కార్పోరేట్ ఆసుపత్రుల నందు వైద్యం పొందవచ్చన్నారు. అలాగే ప్రతి పేద మహిళలకు గ్యాస్ కనెక్షన్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా సబ్సిడీ రునాలు ఇన్సూరెన్సు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు పోషక పధార్థాలు అందిస్తున్నారని చెప్పారు. ఈ విధంగా ఎన్నో పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు అందిచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంమలో ఎంపీడీఓ మల్లీశ్వరి, ఈపిఓఆర్‌డి రామచంద్రారెడ్డి, ప్రభాకర్ ఇండెన్ గ్యాస్ అధినేత సుబ్బారెడ్డి, వైద్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ కోఆర్డినేటర్ మదుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్సా కేంద్ర ప్రారంభోత్సవంలో ఎంపీపీ

వీరబల్లి,డిసెంబర్30, ప్రభాత వార్త :

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన లక్ష్మీ ప్రథమ చికిత్సా కేంద్రం నూతనంగా ప్రారంభించిన సందర్భంగా వీరబల్లి ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి , మరియు రాయచోటి ప్రముఖ వైద్యుడు మహేశ్వర్ రాజుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు రిబ్బన్ కట్ చేసి ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. అనంతరం ఈ కార్యమానికి మదనపల్లె ప్రముఖ ఎముకల వైద్య నిపుణుడు డాక్టర్ కొండా కిరణ్ కుమార్ రెడ్డి హజరయ్యి ప్రారంభించారు. ఈ కార్యక్రమమంలో వైసిపి నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, తారకేశ్వర్ రెడ్డి, వెంకటేశ్, నటరాజ, ఆదినారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ విశ్వనాధరెడ్డి, శివయ్య, బ్రహ్మానంద రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.